AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.01/2022/SP/TS** **Date: 03-01-2022**

# జిల్లావారి సమీక్షలు

**(తేది: 23-01-2022 నుండి)**

జిల్లా అధ్యక్షులు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు,

ఆత్మీయ సాయిరాం!

మీకు మీ కుటుంబసభ్యులకు నూతనసంవత్సర శుభాకాంక్షలు!

సంవత్సరము నెలల వలన, నెలలు దినముల వలన, దినములు గంటలతో, గంటలు నిమిషాలతో, నిమిషాలు సెకన్లతో ఏర్పడతాయి. కావున ప్రతిసెకను కూడా నిత్యనూతనమే అంటారు స్వామి. స్వామివారు అనంత దయతో శ్రీ సత్యసాయి సేవా సంస్థలలో గురుతర సేవా బాధ్యతలు మనకు అందించారు. ప్రతిక్షణం కాలము, కాయము, కర్మలను సద్వినియోగం చేసుకోవడం మనందరి కర్తవ్యం.

సంస్థాగతంగా సమీక్షలు నిర్వహించుకోవడం అనునది ఆధ్యాత్మిక పురోగతికి తోడ్పడగలదను భావముతో, జిల్లావారీ సమీక్షలు నిర్వహించుటకు నిర్ణయించడమైనది.

ఇప్పుడున్న పరిస్థితులలో (ఒమిక్రాన్ విస్తరిస్తున్న నేపథ్యంలో) ఆన్ లైన్ లో ప్రతి ఆదివారం ఒక్కొక్క జిల్లా చొప్పున అన్ని విభాగముల సమీక్ష నిర్వహించబడును. ప్రతి కార్యక్రమంలో ఆధ్యాత్మికత అంతర్లీనముగా ఉండాలన్న స్వామివారి దివ్యసందేశాన్ని, అఖిలభారత అధ్యక్షులు తరచు గుర్తుచేయడం గమనిస్తూ ఉన్నాము. కనుక ఈ సమీక్షలో సంస్థయొక్క మౌలిక విషయములకు ప్రాధాన్యత నిస్తూ మూడు విభాగములయొక్క సమన్వయముతో కూడిన కార్యక్రమముల ప్రణాళిక, అమలుపై పరస్పర చర్చలద్వారా

సంస్థ కార్యకలాపాలను విస్తరింపజేసి, సంస్థను బలోపేతముచేయుటకు ఈ సమీక్ష దోహదపడగలదని భావించడమైనది.

రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర సమన్వయకర్తలు నిర్వహించు ఈ సమీక్షలో జిల్లా / కార్య నిర్వాహక అధ్యక్షులు, జిల్లా సమన్వయకర్తలు (ఆధ్యాత్మిక, సేవా, విద్యా, యువజన విభాగములు) మరియు జిల్లాలోని ఇతర ఆక్టివిటీ ఇంచార్జీలు తప్పకుండా పాల్గొనవలసి ఉంటుంది.

జిల్లాలోని అన్ని సమితీలు మరియు భజన మండలీలలో వివిధ విభాగములలో నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమముల వివరములతో, గణాంకములతో సిద్ధముగా ఉండగలరని మనవి.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

పి.వెంకట్రావ్